మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

ఆదివారం SUNDAY 18.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 54 ॥ వెల (Price) రూ.8.00



మంచిర్యాల జిల్లా కవ్వాల్‌లో పురుగుల మందుతాగేందుకు యత్నిస్తున్న గొల్ల లచ్చన్న వద్ద డబ్బా లాక్కుంటున్న మరోరైతు బుచ్చన్న

## మాఫీ మోసంపై దద్దరిల్లిన రాష్ట్రం




నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో నిర్వహించిన ధర్నాలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్లకార్డు ప్రదర్శిస్తున్న రైతు



**రోడ్డెక్కిన రైతన్న** కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పూర్తిచేశామని చెప్తున్నా రాష్ట్రంలో వేలాదిమంది రైతులు తమకు రుణాలు మాఫీ కాలేదంటూ రోడ్డెక్కారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వేంపేట కెనరా బ్యాంకు ఎదుట రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు



**సీఎం దిష్టిబొమ్మకు శవయాత్ర** రుణమాఫీ విషయంలో ప్రభుత్వ మోసాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహిస్తున్న రైతులు

# తీరని రుణం.. రైతుల రణం

## ఒట్టుతీసి గట్టుమీద పెట్టి.. రుణమాఫీని ఎగ్గొట్టి..

ఆదిలాబాద్ నుంచి జోగులాంబ జిల్లా దాకా సంగారెడ్డి నుంచి కొత్తగూడెం జిల్లా దాకా రైతన్నల నిరసనలతో తెలంగాణ దద్దరిల్లింది. రేవంత్ రుణ మోసంపై రణభేరి మోగించింది. పోయిన ప్రతి జిల్లాలో అక్కడి గుడిలోని దేవుడిపై ఒట్టేసి మరీ చెప్పిన మాఫీని గట్టున పెట్టిన ముఖ్యమంత్రి తీరుపై రైతులోకం భగ్గుమన్నది. ఒకే దఫాలో చేస్తానన్న రుణమాఫీని మూడు దశల కిందికి మార్చినా, ఇవాళ కాకపోతే రేపైనా అవుతుందని పంద్రాగస్టు దాకా ఓపికగా వేచిచూసిన అన్నదాతలు.. ఇది మాఫీ కాదు, మోసమని గుర్తించి ఒక్కసారిగా రోడ్డెక్కారు. ఎక్కడికక్కడ, ఎవరికి వారుగా ముందుకు కదిలారు. శవయాత్రలు, దిష్టిబొమ్మల దహనాలు, ధర్నాలు, అధికారుల నిలదీతలు, ఆత్మహత్యాయత్నాలు, రాస్తారోకోలు ఇలా ఎవరికి తోచిన రూపంలో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేవంత్ సర్కారు చేసిన పాపం చివరికి బ్యాంకుల మెడకు చుట్టుకున్నది. అనేక చోట్ల రైతులు బ్యాంకుల్లోకి చొరబడి మాకెందుకు రుణమాఫీ కాలేదంటూ బ్యాంకర్లను నిలదీశారు. అసలేం జరిగిందో, ఏ ప్రాతిపదికన మాఫీ చేశారో తెలియని బ్యాంకర్లు జవాబు చెప్పలేక, రైతుల్ని ఏమీ అనలేక ఆపసోపాలు పడ్డారు. అనేక చోట్ల రైతులు గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన రుణమాఫీతో ప్రస్తుత పరిస్థితిని పోల్చి మాట్లాడుకున్నారు. ఎవరు, ఏ రైతు, ఎప్పుడు, ఎంత పంట రుణం తీసుకున్నాడన్న వివరాలన్నీ బ్యాంకుల వద్ద సిద్ధంగా ఉండగా రేవంత్ ప్రభుత్వం ఇప్పటికీ సమాచారం సేకరిస్తున్నాం అంటూ సాకులు చెప్తున్నదని వారు ధ్వజమెత్తారు. ఒట్టుదీసి గట్టుమీద పెట్టి మాఫీని ఎగ్గొట్టడమే సీఎం రేవంత్ పని అంటూ తిట్టుకోవడం వినిపించింది.

- పంద్రాగస్టులోపు పూర్తికాని రుణమాఫీ.. అప్పులున్న రైతుల సంఖ్య 70 లక్షలు
- రుణమాఫీ అయింది 22 లక్షల మందికే.. 2 లక్షలకుపైగా ఉంటే మొండిచెయ్యే
- అర్హులని సర్కారే తేల్చిన 32.5 లక్షల మందిలోనూ 10 లక్షల మంది రైతులకు కోత
- మోదీ సర్కారు తెచ్చిన పీఎం కిసాన్ నిబంధనలను వాడుకున్న రేవంత్ ప్రభుత్వం

**2014లో కేసీఆర్ సర్కారు చేసిన లక్ష రుణమాఫీ కంటే 2024లో రేవంత్ సర్కారు చేసిన 2 లక్షల రుణమాఫీలో రైతుల సంఖ్య తగ్గింది.. మాఫీ మొత్తమూ తగ్గింది. వివరాలు**

| జిల్లా | 2014 | 2024 | తగ్గుదల |
|---|---|---|---|
| నల్లగొండ | 4,95,000 | 3,32,490 | 1,62,510 |
| కరీంనగర్ | 3,77,984 | 2,60,651 | 1,17,333 |
| నిజామాబాద్ | 3,79,520 | 1,76,056 | 2,03,464 |
| ఖమ్మం | 3,58,026 | 1,72,433 | 1,85,593 |
| మహబూబ్‌నగర్ | 6,02,085 | 3,38,548 | 2,63,537 |
| మెదక్ | 4,17,591 | 2,85,493 | 1,32,098 |
| వరంగల్ | 4,13,474 | 2,64,781 | 1,48,693 |
| ఆదిలాబాద్ | 3,16,195 | 2,28,085 | 8,8110 |
| రంగారెడ్డి | 2,10,252 | 1,79,484 | 30,768 |
| మొత్తం | 35.67 లక్షలు | 22.38 లక్షలు | 13.32 లక్షలు |

**2014 కంటే 2024 నాటికి**

- తెలంగాణలో రైతుల సంఖ్య భారీగా (45లక్షల నుంచి 70 లక్షలకు) పెరిగింది. సాగు విస్తీర్ణం (1.31 కోట్ల ఎకరాల నుంచి 2.38 కోట్ల ఎకరాలకు పెరిగింది.
- రైతులు తీసుకున్న పంట రుణాల మొత్తం 33 వేల కోట్ల నుంచి 65 వేల కోట్ల రూపాయలకు పెరిగింది.
- అప్పుడు లక్ష రుణమాఫీకే 36.68 లక్షల మంది అర్హులయ్యారు. రూ.19,198 కోట్లు ఖర్చు అయ్యాయి.

**మరిప్పుడు 2 లక్షల రుణమాఫీకి అంతకంటే తక్కువ మందే ఎలా అర్హులవుతారు? అంతకంటే తక్కువ మొత్తం ఎలా సరిపోతుంది?**

## రైతుకు అండగా గులాబీ దళం



- ప్రతి గ్రామంలో మాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తాం
- రాష్ట్రవ్యాప్తంగా ఎల్లుండి నుంచి వారం అదే పనిలో › 10
- కలెక్టర్, మంత్రి, సీఎం, గవర్నర్‌కు ఆ వివరాలు అందిస్తాం
- అప్పటికీ సర్కారు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణ
- మాఫీ పూర్తైతే కలెక్టరేట్‌లో కౌంటర్లెందుకు?: కేటీఆర్
- బీజేపీ జెండాతోనే చచ్చిపోతానని మోదీతో అన్న సీఎం
- దీనిపై రేవంత్‌రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్

## గద్దె దిగాల్సింది రేవంతే

› 10



- మాఫీ చేయడంలో పూర్తిగా విఫలం
- రైతులను మోసం చేసి దైవ ద్రోహం
- మరో రైతాంగ ఉద్యమానికి శ్రీకారం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్ఘాటన

### లెక్క తప్పిందిలా..

**రూ.49,500 కోట్లు**
ఎస్‌ఎల్‌బీసీ లెక్క ప్రకారం మాఫీకి అర్హులైన రైతుల రుణాల మొత్తం

↓

**రూ.40,000 కోట్లు**
కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలుత అవసరం అన్న నిధులు

↓

**రూ.31,000 కోట్లు**
ఆ తర్వాత మాఫీ కోసం క్యాబినెట్‌లో ఫైనల్ చేసిన నిధులు

↓

**రూ.26,000 కోట్లు**
రుణమాఫీకి బడ్జెట్‌లో పెట్టిన నిధులు

↓

**రూ.17,933 కోట్లు**
చివరికి రుణమాఫీకి వాడిన నిధులు

### రుణమాఫీ సిత్రాలు

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 130 సంఘాలకు చెందిన 96,338 మంది రైతులకు రుణమాఫీ కాగా ఇంకా 36,543 మందికి రూ.421.70 కోట్లు మాఫీ కావాల్సి ఉన్నది.

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ ఇండియన్ బ్యాంకులో 1,400 మంది రైతులకు 311 మందికే రుణమాఫీ అయింది.

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వేంపేట కెనరా బ్యాంకులో 2వేల మంది రైతులకు 1,021 మందికే మాఫీ అయింది.

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట ఇండియన్ బ్యాంకులో 1,280 మంది రైతులకు 432 మందికే రుణమాఫీ అయింది.

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడి మడుగు ఇండియన్ బ్యాంకులో 1,308 మంది రైతులకు 173 మందికే రుణమాఫీ జరిగింది.

దుండిగల్ బ్యాంక్‌లో 632 మందికి కేవలం 14 మంది రైతులకు చెందిన రూ.4.30 లక్షలనే ప్రభుత్వం మాఫీ చేసింది.

### 2 లక్షల పైబాకీ చెల్లిస్తేనే రుణమాఫీ

ఎట్టి పరిస్థితుల్లోనూ మోసం చేయం: మంత్రి తుమ్మల › 10




# హరీశ్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దౌర్జన్యం



సిద్దిపేటలో మాజీమంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై దాడిని నిరసిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు




- అర్ధరాత్రి గూండాల అరాచకం.. ప్రజలు, అభిమానుల ఆగ్రహం
- దద్దరిల్లిన సిద్దిపేట.. దాడి వెనుక మైనంపల్లి హస్తం?
- ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు

సిద్దిపేట, ఆగస్టు 17( నమస్తే తెలంగాణ ప్రతినిధి): రుణమాఫీ సవాళ్లపై వెలసిన ఫ్లెక్సీలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య చిచ్చు రగిల్చాయి. ఫ్లెక్సీ వార్ చినికి చినికి గాలివానగా మారి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. పోలీసుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంపై శుక్రవారం అర్ధరాత్రి దాడిచేశారు. క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకున్న ఇరువర్గాలు పోటాపోటీ ర్యాలీలు, నినాదాల మధ్య శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు సిద్దిపేటలో ఉద్రిక్తత నెలకొన్నది. రుణమాఫీ సవాళ్ల నేపథ్యంలో సిద్దిపేటలోని పలు కూడళ్లలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజీనామా చేయాలని అనుచిత కామెంట్లతో › 11వ పేజీలో



### దాడి బాధాకరం

*హరీశ్‌రావు నివాసంపై దాడిని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ డాక్టర్ ఆండ్రూ ఫ్లెమింగ్ ఖండించారు. దాడిదృశ్యాలను చూస్తే చాలా బాధ కలిగిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. హరీశ్‌రావు అంటే ఎంతో గౌరవం అని, ఆయనతో అనేక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపానని వెల్లడించారు.*





### మంత్రి జూపల్లి కాన్వాయ్ అడ్డగింత

అడ్డుకున్న సరిత అనుచరులు
కాంగ్రెస్‌లో వర్గపోరు › 11

## ‘ముడా’ చిక్కుల్లో సిద్ధరామయ్య



- కర్ణాటక సీఎంను విచారించేందుకు గవర్నర్ అనుమతి
- సిద్ధరామయ్య భార్యకు విలాస ప్రాంతాల్లో స్థలాలు › 7
- తెర వెనుక చక్రం తిప్పిన కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర
- బీజేపీ సహా హక్కుల కార్యకర్తల సంచలన ఆరోపణలు
- ‘ముడా’లో రూ. 4 వేల కోట్ల మేర స్కామ్ అంటూ ఫైర్
- రాజీనామా చేసేంత తప్పు తానేం చేయలేదన్న కర్ణాటక సీఎం